పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# సంక్షేమ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం.

## స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి.

## తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి.




తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 24. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న విధానాలు సంక్షేమ అభివృద్ధి దిశగా పరుగెడుతోందని అన్నారు తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు వనభాగలక్ష్మి. తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రభుత్వమే ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కు అనకాపల్లిలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు స్టీల్ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్షమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేటువంటి విధానం జరుగుతుందన్నారు.నారా లోకేష్ పాదయాత్రలో ఏదైతే హామీలు ఇచ్చారో ఆదిశగా నిన్న లక్ష ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధం చేస్తుందన్నారు, నూతన సంవత్సరం ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ గురించి వివరించేటువంటి విధానాన్ని జాబ్ క్యాలెండర్ లో రూపొందించామన్నారు. వైసీపీ చేస్తున్న తీరు కోడి గుడ్డు మీద ఈకలు పీకడానికి చూస్తున్నారన్నారు.తిరుమల కు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్, అధికారులతో కలిసి గంటలు గంటలుగా భక్తులకు కావలసిన సదుపాయాల గురించి మాట్లాడడం జరిగిందన్నారు. సీఎం ప్రక్కనే బి ఆర్ నాయుడు ఉన్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబర్ నెల లోనే 73 వేల బ్రేక్ టికెట్లు అమ్మేశారు, 300 రూపాయల ప్రత్యేకత దర్శనాలను వైవి సుబ్బారెడ్డి చిన్నప్ప అమ్మేశాడు అలాగే గత టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి 6281 బ్రేకు దర్శనాలు అమ్మేసినటువంటి ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు,ఎవరెవరు ఏం చేస్తున్నారో అవన్నీ మనకు తెలుసు అన్నారు.ప్రపంచమంతా తిరుపతి వైపు చూస్తుంటే అభివృద్ధి సంగతి పక్కనపెట్టి బురద చల్లేటువంటి వ్యవహారాన్ని వైసిపి చేస్తుందన్నారు. వెంకటేశ్వర స్వామి తో పెట్టుకుంటే మాడి మసైపోతారని,హిందువుల మనో బాధ దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు.

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి......

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా పరుగులు తీస్తుందని అన్నారు కూడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిస్సహాయ స్థితిలో తిరుమలను భగవంతుని అడ్డుపెట్టుకొని పాపాల మాటలు మాట్లాడుతున్నారు. గత టిటిడి చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి,ముఖ్యమంత్రిని పిలిపించి టీటీడీ బోర్డు విషయాలతో చర్చించిన దాఖలాలు ఉన్నాయా అని అన్నారు. కుటుంబ సభ్యులతో అన్నదానానికి వెళ్లి పదిమందికి భక్తులకు వడ్డించారా...? ప్రశ్నించారు.

ప్రస్తుతం ఏపీకి రావడానికి పారిశ్రామిక రంగాలు క్యూ కట్టుతున్నాయి.గత ఎన్నికలలో ఇచ్చిన ఎన్నికల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్న దానికంటే అంతకు మించి ఇచ్చేటువంటి బాధ్యత మా సీఎం కి ఉంది అన్నారుఆంధ్ర రాష్ట్రంలోవున్న యువత ఎక్కువగా మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్ వైపే చూస్తున్నారు.రానున్న ఎన్నికలు వన్ సైడ్ గా జరగబోతున్నాయి మీరు ఊహించినటువంటి తీర్పు వస్తుంది అన్నారు.

యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్........

వైసిపి కుటుంబంలో వైయస్ జగన్లాంటి అన్న ఎవరికి ఉండకూడదని సొంత చెల్లెలు వైయస్ షర్మిల చెబుతుందన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతలు చేస్తున్న చేష్టలు మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధికి ఆమడ దూరంలో పెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అని ఎద్దేవా చేశారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి.......

తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజం చేయాలనుకుంటున్నారు ఆయన చేస్తున్న ఉడత బెదిరింపులకు మేము భయపడమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాకు సంస్కారం నేర్పించారన్నారు, నిత్యం అల్లరి మూకలతో తిరిగి తిరిగే వ్యక్తి భూమన ఆయనకు దాడులు చేయించే సంస్కృతి అలవాటు ఉందన్నారు. భూమన చేసే నిర్వాకం అందరికీ తెలుసని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. భూమన ఆటలు సాగనివ్వమని, కార్యకర్తల జోలికొస్తే తరిమి కొడతామన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో అలజడులు సృష్టించకండి అంటూ హెచ్చరించారు.

# మునగలపాలెం పాఠశాలలో స్టెమ్ ల్యాబ్ ప్రారంభం

## -- విద్యాభివృద్ధికి ప్రగతి సంస్థ కీలక అడుగు






ఏర్పేడు, పెన్ పవర్, మార్చి,24 : తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మునగలపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టెమ్ (స్టెమ్ ) ల్యాబ్‌ను క్రై సంస్థ బెంగళూరు సహకారంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తి పెంపొందించడం లక్ష్యంగా ఈ ల్యాబ్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉండటంతో విద్యలో వెనుకబడిన పిల్లలలో ఆసక్తి పెంచేందుకు ఒక్కో పాఠశాలకు సుమారు రూ.7 లక్షల విలువైన స్టెమ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ల్యాబ్‌ల ద్వారా ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు, బాల్యవివాహాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సైన్స్ కోర్సులపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, స్టెమ్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు. బడిబయటి పిల్లలు, బాల కార్మికులు, బాల్యవివాహాల నిర్మూలనలో ప్రగతి సంస్థ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య మాట్లాడుతూ, ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులు ఎక్కువ కాలం గుర్తుంచుకునేలా నేర్చుకుంటారని, ఈ ల్యాబ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తిరుపతి డివిజన్ డీవైఈఓ ఇందిరా దేవి మాట్లాడుతూ, జిల్లాలో ప్రగతి సంస్థ ఏర్పాటు చేసిన ఏడవ స్టెమ్ ల్యాబ్ ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు స్మార్ట్ సర్క్యూట్స్, న్యూటన్ నియమాలు, శరీర భాగాలపై విద్యార్థులకు ప్రాయోగికంగా వివరించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ, ఎంఈవో ప్రేమలత, స్థానిక సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ చౌదరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖాసీంబీ, ప్రగతి సంస్థ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది

## విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం, కనెక్టివిటీ బ్రిడ్జి ప్రారంభించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## రూ.1.90 కోట్ల వ్యయంతో మూడు కీలక ప్రజాపయోగ పనులు ప్రారంభం






కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 24 గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. కలిగిరి మండలం గంగిరెడ్డిపాలెం పంచాయతీ లో మంగళవారం విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం, భట్టువారిపాలెం -- గంగిరెడ్డిపాలెం కనెక్టివిటీ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం, గంగిరెడ్డిపాలెం బ్రిడ్జిను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ సుమారు రూ.1 కోటి 90 లక్షల వ్యయంతో గంగిరెడ్డిపాలెం పంచాయతీలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ, రైతుల సేవా అవసరాల తీర్చడం, రవాణా సౌకర్యాల మెరుగుదల వంటి ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులు చేపట్టడం జరిగినదని అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. అలాగే రైతు సేవా కేంద్రం ప్రారంభం రైతాంగానికి మరింత బలాన్నిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. విత్తనాలు, ఎరువులు, సాగు సలహాలు, వ్యవసాయానికి సంబంధించిన పలు సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రావడం వల్ల రైతులు సకాలంలో అవసరమైన సహాయం పొందగలరని చెప్పారు. భట్టువారిపాలెం-- గంగిరెడ్డిపాలెం కనెక్టివిటీ బ్రిడ్జి ప్రారంభం రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఎంతో ఊతమిస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, సాధారణ ప్రజలందరికీ ఈ వంతెన ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామీణాభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆరోగ్యం, వ్యవసాయం, రవాణా, తాగునీరు, విద్య వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలి కాకాణ పూజిత





నెల్లూరు పెన్ పవర్ మర్చి 24. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి, మాట్లాడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పరమ పవిత్రమైనటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను బి ఆర్ నాయుడు దిగజార్చాడు బి.ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా కొనసాగే అర్హత లేదు బి ఆర్ నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి కూటమి నాయకులు చేస్తున్న దురాగతాలకు వెంకటేశ్వర స్వామి కచ్చితంగా శిక్షిస్తాడు రాజకీయాలతో సంబంధం లేని వైయస్ భారతీ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటు రాజకీయాలకు అతీతంగా వైయస్ భారతమ్మ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు భారతమ్మ పట్ల మరొకసారి టిడిపి నేతలు నోరు జారితే సహించేది లేదు. కాకాణ పూజిత

# పలువురు రాష్ట్ర మంత్రులతో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆత్మీయ భేటీ



నెల్లూరు పెన్ పవర్ మార్చి 24. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్ ఎం డి ఫరూఖ్, మంత్రి కొల్లు రవీంద్ర, మారిటైమ్ చైర్మెన్ దామంచర్ల సత్య, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు, బీద రవిచంద్ర, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బల్లి కళ్యాణ చక్రవర్తి తదితరులతో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆత్మీయ భేటీ అయ్యారు. నెల్లూరు మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఆత్మీయ విందు అనంతరం వివిధ అంశాలపై వారు చర్చించారు. పార్టీ బలోపేతం ఇతర అంశాలపై మాట్లాడారు.

# రైతు భరోసా కేంద్రాలు వడ్ల మండి లను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ లీలారాణి




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 24. బుచ్చి మండలం లోని పెనుబల్లి, కాగో?లుపాడు, రేబాల. సల్మాన్ పురం లలో తనిఖీ చేసిన మెప్మా పీడీ మరియు స్పెషల్ ఆఫీసర్ కుమారి బి లీలా రాణి రైతుభరోసా కేంద్రాలలో (పీపీసీ ) ఏవిదంగా వడ్లు కొనుగోలు చేస్తున్నారు, ఎంత తేమ శాతమ్ వుంది రైతులకు గిట్టు బాటు ధర అందుతుంది, ఎంత మంది దగ్గర కొనుగోలు చేసినారు. పరిశీలించారు, తదుపరి వడ్ల కళ్ళములు తనిఖీ చేసి రైతుల వద్ద అమ్మకం లొ గల ఇబ్బందులు తెలుసు కొని. త్వరిత గతిన కొనుకోలు చేయమని సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లొ బుచ్చి ఎమ్ ఆర్ ఓ వెంకటేశ్వర్లు ఏ ఓ పాల్గొన్నారు


# సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పిలుపు






శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,24: శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల విభాగం" కార్యక్రమం మర్యాదపూర్వకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల అర్జీలను నేరుగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి విన్నపాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం సాధించి, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడం మరియు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించి, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదపడటంతో పాటు, పార్టీ బలోపేతానికి కూడా కీలకంగా నిలుస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

# అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ మండల అధ్యక్షుడిని ఆత్మీయంగా పరామర్శించిన బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,24: కేవీబి పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ రామానుజులు నాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి బొజ్జల బృందమ్మ వారి స్వగ్రామానికి విచ్చేసి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రామానుజులు నాయుడు గారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరంగా తెలుసుకున్న బొజ్జల బృందమ్మ ,ఆయన త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే ధైర్యంగా ఉండాలని, విశ్రాంతి తీసుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. రామానుజులు నాయుడు పార్టీ అభివృద్ధి కోసం, ప్రజాసేవ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న నేత అని, ఆయన సేవలు పార్టీకి ఎంతో విలువైనవని బొజ్జల బృందమ్మ ప్రశంసించారు. త్వరలోనే ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వచ్చి సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రామానుజులు నాయుడు కి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తమ మద్దతు తెలిపారు.

# తిరుమల పవిత్రతకు భంగం: వైసీపీపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘాటు విమర్శలు



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,మార్చి ,24 : తిరుమల క్షేత్ర పవిత్రతను దెబ్బతీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్నప్పుడు అన్యమత ప్రచారం, డిక్లరేషన్ వంటి కీలక అంశాలపై మౌనం పాటించిన వైసీపీ నాయకులు, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత హిందూ ముసుగులో రాజకీయ ప్రయోజనాలు పొందాలని ప్రయత్నించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డిని నియమించడం ద్వారా తిరుమల ప్రతిష్టను దిగజార్చారని, హిందూ ధర్మంపై గౌరవం లేని వ్యక్తులకు కీలక పదవులు అప్పగించడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీవేంకటేశ్వర స్వామిని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను ప్రోత్సహించడం వైసీపీ అసలు వైఖరిని వెల్లడిస్తోందని అన్నారు. స్వామివారి ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి అపవిత్రం చేసిన ఘటనపై వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఆయన, గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయ వనరుగా మార్చి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి నేతలపై డీప్ ఫేక్ ఫోటోలు, వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. వైసీపీ అబద్ధాలు, కుట్రలను ప్రజలు ఇప్పటికే గుర్తించి 2024 ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని, 2029లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రానివ్వకుండా ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. దేవుడిపై భక్తి, భయం కలిగిన కూటమి నాయకత్వం తిరుమల పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉందని, స్వామివారికి ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

# శాంతిభద్రతల కాపాడువారికి ఘన సన్మానం -- అనిత జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, పెన్ పవర్,మార్చి,24: స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర హోమ్ మంత్రి వర్యులు వంగలపూడి అనిత జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, సమర్థవంతమైన నాయకత్వంతో ముందుకు సాగుతున్న అనిత గారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు, ప్రజా రక్షణకు అంకితభావంతో సేవలందిస్తున్న ఆమె సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

# 1.50 లక్షల కోట్ల స్టీల్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం -- మంత్రి నారా లోకేష్ కార్యదక్షతపై ప్రశంసలు



శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి 24 : సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన వంటి కీలక అంశాల్లో వేగవంతమైన నిర్ణయాలతో పాటు పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కార్యదక్షతకు మారుపేరుగా నిలిచారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో అరసులోరమిట్టల్ నిప్పోన్ స్టీల్ ఇండియా స్టీల్ ప్లాంట్‌కు భూమి పూజ జరగడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వేగవంతంగా పూర్తి కావాలని, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. "నమ్మకాన్ని నిలబెట్టిన నాయకత్వం"గా మంత్రి లోకేష్‌ను అభివర్ణిస్తూ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో ఇది చారిత్రాత్మక ముందడుగని తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యువతకు మంచి భవిష్యత్తు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కలగనుందని తెలిపారు. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇది కేవలం స్టీల్ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా "స్టీల్ సిటీ"గా రూపాంతరం చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం స్మశానవాటికల భద్రత పై ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టి



గూడూరు, పెన్ పవర్, మార్చి,24: నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ ని కలిసి, గాంధీనగర్,కోట-ఏఎస్ పురం ప్రాంతాల్లో ఉన్న ముస్లిం స్మశానవాటికలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయుటకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మశానవాటికల అభివృద్ధి, భద్రత కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం అత్యవసరమని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నిధులు విడుదల చేయాలని మంత్రి ,కోరారు. మంత్రి ఫరూక్ ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# కలసి పనిచేద్దాం.. టి బి వ్యాధిని తరిమేద్దాం " డాక్టర్ సుజాత "




పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 24 అందరం కలసి పనిచేద్దాం.. టి బి ( క్షయ ) వ్యాధిని తరిమేద్దాం అనే నినాదంతో మంగళవారం పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ప్రపంచ టీబీ నివారణ దినోత్సవంలో భాగంగా–టి బి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీ నివారణ మా లక్ష్యం – క్షయ వ్యాధి రహిత రాష్ట్రమే మా ధ్యేయం అన్న ఆశయ సాధన తో ప్రతిజ్ఞ చేశారు. దేశంలో ఏ పౌరుడు వ్యాధి సోకి చనిపోకూడదని, వారిని రక్షించడం మన బాధ్యత అన్న భావనతో టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి సరైన సమయంలో చికిత్స అందించాలని డాక్టర్ చైతన్య సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి, వారి ప్రాణాలకు భరోసాగా నిలవాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ వ్యాధి పై అవగాహలేని ప్రజలకు అవగాహన కల్పించడం మన బాధ్యత అని గుర్తు చేశారు. జాతీయ వ్యాధుల జాబితాలో ఒకటైన క్షయ వ్యాధి రహిత రాష్ట్రంగా, దేశంగా గుర్తింపు రావాలంటే ప్రజలను చైతన్య అనంతపరచి రోగ కట్టడికి చేపట్టాల్సిన జాగ్రత్తలు పాటించాలని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివ రెడ్డి , పి హెచ్ ఎన్ విజయలక్ష్మి , హెచ్ వి రాజ్ కుమారి , స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్స్, ఎల్ టి, ఫార్మసిస్ట్, ఎఫ్ ఎన్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో పల్టీ కొట్టిన స్కూటరిస్ట్ తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు...




పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 24 వాహనదారులు ఏమరపాటు తనమో, నిర్లక్ష్యమో కానీ 71వ జాతీయ రహదారిపై ప్రమాద సంఘటనల్లో ప్రాణాలు కోల్పోతున్న వారు కొందరైతే, తీవ్ర గాయాలకు లోనై కొన్ని నెలల పాటు ఆసుపత్రులకే పరిమితమవుతున్నారు. తిరుపతి– పూతలపట్టు 71 జాతీయ రహదారి ఆరు లైన్ల విస్తరణకు నోచుకున్న తరచూ ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం పెళ్లకూరు మండల పరిధిలోని అక్క గారి పేట గ్రామ సమీపంలోని రహదారిపై ఓ స్కూటరిస్ట్ అదుపుతప్పి, ఆదమరచి డివైడర్ను బలంగా ఢీ కొట్టి రక్త గాయాలకు గురయ్యాడు. తొట్టంబేడు మండల పరిధిలోని కారాకొల్లు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ కృష్ణాపురం గ్రామ నివాసి వినోద్ (32) స్కూటర్ పై బయలుదేరి నాయుడుపేట మండల పరిధిలోని కొత్త పాలెం అత్తగారింటికి వస్తున్న సమయంలో పాల్టీ కొట్టి ప్రమాద బారిన పడ్డాడు. తలకు తీవ్రమైన రక్త గాయం కావడంతో అచేతన స్థితిలో పడిపోయాడు. హైవే అంబులెన్స్ 1033 వాహన సిబ్బంది హుటాహుటిన చికిత్స నిమిత్తం కాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిస్థితి గమనించి మెరుగైన వైద్యం అందించాలని తిరుపతి నగరంలోని నారాయణద్రి ప్రైవేటు వైద్యశాలకు తరలించడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను పరిశీలించారు. శిరస్త్రాణం లేకుండా ప్రమాదానికి గురి కావడంతో ప్రత్యక్షంగా తలకు బలమైన గాయం అయింది.

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

## రామనామ స్మరణతో మార్మోగిన తిరువీధులు






తిరుపతి/పెన్ పవర్/మార్చి 24 తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు మంగళవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 8.30 గంటలకు శ్రీ సీతా--లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తుల రామనామ స్మరణతో తిరుపతి తిరువీధులు మార్మోగాయి. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు భక్తి భావంతో రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన అనంతరం ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు. రథోత్సవానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక తాత్పర్యం ఉంది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులుగా భావిస్తారు. ఈ విధంగా శరీరాన్ని రథంతో పోల్చడం ద్వారా శరీరం వేరని, ఆత్మ భిన్నమని తెలియజేసే ఆత్మ--అనాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవం ద్వారా భక్తులకు ఈ తత్త్వజ్ఞానం తెలియజేయబడుతుంది. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, ఇంజినీరింగ్ అధికారులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మార్చి 25న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు.

## ఉగాది పంచాంగ ఆవిష్కరణ: శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహణ




శ్రీకాళహస్తి , పెన్ పవర్,మార్చి, 24 : శ్రీకాళహస్తి పట్టణంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, టిడిపి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టీవీ5 మరియు హిందూ ధర్మం న్యూస్ ఛానల్ సంయుక్తంగా విడుదల చేసిన ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఉగాది పంచాంగం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. పంచాంగం ద్వారా శుభాశుభాలను తెలుసుకొని మన జీవన విధానాన్ని సక్రమంగా నిర్వహించుకోవడం భారతీయుల ప్రత్యేకత అని అన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీవీ5 శ్రీకాళహస్తి రిపోర్టర్ హరీష్ రాయల్, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షులు మునిరాజా నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, తాటిపర్తి రవీందర్ రెడ్డి తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగడంతో హాజరైనవారు హర్షం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఇలాంటి పంచాంగ ఆవిష్కరణలు ప్రజల్లో శుభసంకల్పాలను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## 1.రూ. కోటి 11 లక్షలతో జొన్నవాడలో అభివృద్ధి..




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 24. జొన్నవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లోనే ఒక్క జొన్నవాడ పంచాయతీలోని కోటి 11 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మంగళవారం జొన్నవాడలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీలు , వాటర్ బోర్ పాయింట్లకు కూటమి ప్రభుత్వ నాయకులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో చేస్తుందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యానికి మద్దతు ధర 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి అమాలీలతో సహా నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రతి పేదవాడికి నివేశ స్థలాలు ఇంటి నిర్మాణం చేపడుతామని తెలిపారు అదేవిధంగా రెండు నెలల్లో గిరిజనులు కల నెరవేరుస్తామని అన్నారు. నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి పనిచేయాలని సూచించారు. రైతులకు రాజముద్రత పాసుపుస్తకాలు అందించడం జరిగిందని రీసర్వే లో ఎలాంటి తప్పులు ఉన్న వాటిని పునరుద్ధరించుకునేందుకు అవకాశం ఉందని దీనికి అధికారులందరూ ప్రజలకు సహకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు నివేశ స్థలాలు మంజూరు చేయాలి: సీపీఐ డిమాండ్




గూడూరు, పెన్ పవర్, మార్చి,24: అర్హులైన పేదలకు నివేశ స్థలాలు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఇచ్చిన ఇళ్లు, ఇళ్ల స్థలాల హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. అలాగే భూమిలేని పేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని, బాడుగ ఇళ్లలో ఉంటున్న వారికి అద్దె చెల్లించాలని, జి.ఓ నం.23 సడలించాలని డిమాండ్ చేశారు. భూ మాఫియాను అరికట్టడంతో పాటు అర్హులకు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి జమాలుల్లా, సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ , సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ.టి. యు .సి నియోజవర్గ కార్యదర్శి నారాయణ , బిల్డింగ్ వర్కర్స్ నాయకులు మీరా భాయ్ , ప్రజానాట్య మండలి నాయకులు గోపాల్, రెట్టపల్లి శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాజ, వెంకటయ్య, వెంకటేష్, అనూక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, రిజ్వాన్, నస్రీన్, హుస్సేన్ బీ, కృష్ణ వేణి, భాషా, మధు, హబీబ్, జిలానీ, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## టి.బి నివారణలో ఉత్తమ సేవలకు డాక్టర్ హరిప్రసాద్‌కు ప్రశంసాపత్రం



గూడూరు, పెన్ పవర్,మార్చి,24: ప్రపంచ టి.బి వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సమీపంలోని సిద్ధు అలెర్జీ ఊపిరితిత్తుల ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ఎన్. హరిప్రసాద్‌కు ఉత్తమ సేవలకుగాను ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ శైలజ, తిరుపతి రుయా ఆసుపత్రి పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, టి.బి వ్యాధి నివారణలో తన సేవలకు గుర్తింపుగా వరుసగా 8వ సారి ఈ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యానికి మరింత సేవలు అందిస్తానని తెలిపారు.

## మధ్యాహ్న భోజనంపై గరికపాటి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : డి.వి.ఎం.సి సభ్యుడు కె.వి. రమణ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,మార్చి ,24 : ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలను డి.వి.ఎం.సి సభ్యుడు కె.వి. రమణ తీవ్రంగా ఖండించారు. నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించే ఈ పథకాన్ని కించపరచేలా మాట్లాడటం బాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేదిగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం వారి హక్కు అని, దానిని "భిక్ష"గా చిత్రీకరించడం వల్ల పిల్లల్లో ఆత్మన్యూనత భావం పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. 'విద్యా హక్కు చట్టం' మరియు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఈ పథకం రాజ్యాంగబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పేద, అణగారిన వర్గాల పిల్లలపై సమాజంలో ఉన్న వివక్షను మరింత పెంచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ముచ్చివోలులో శ్రీ సీతారామ స్వామి మహా కుంభాభిషేకం -- భక్తులతో కళకళలాడుతున్న పుణ్యక్షేత్రం




శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్ , మార్చి, 24 : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ముచ్చివోలు గ్రామంలో భక్తి వాతావరణం ఉట్టిపడుతోంది. దేవాదాయ శాఖ సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ధార్మిక కార్యక్రమాలు నేడు ప్రధాన ఘట్టంతో ముగియనున్నాయి. ఉదయం నుంచే ముచ్చివోలు శ్రీరామ సేవా సమితి, హరేరామ భజన బృందం ఆధ్వర్యంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9:48 నుండి 9:52 గంటల మధ్య ఉన్న శుభ ముహూర్తంలో విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం యంత్ర స్థాపన, దేవస్య బింబ స్థాపన, విమాన కుంభాభిషేక సంప్రోక్షణ వంటి పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శనం, గో దర్శనం, కన్యా దర్శనం, వేద ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. కుంభాభిషేకం అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తులను అలరించనుంది. భక్తుల కోసం విస్తృతంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి 10 గంటలకు టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పవిత్ర మహోత్సవానికి భక్తులందరూ హాజరై స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని గ్రామ సర్పంచ్, శ్రీరామ సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

## సచివాలయ ఉద్యోగి పై దాడి హేయమైన చర్య....

**ప్రభుత్వ ఉద్యోగిపై పిడి గుద్దులు...**
**టాక్స్ అడిగితే కొడతారా....**
**వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెంగల్ ్రాయులు**

రేణిగుంట , పెన్ పవర్, మార్చ్ 24. విధి నిర్వహణలో ఉన్న సచివాలయ ఉద్యోగిపై కొందరు వ్యక్తులు బలితెగించి దాడి చేశారు. తిరుపతి ప్రకాశం రోడ్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న నాగార్జున పన్ను వసూలులో భాగంగా సీఎం ప్రింటర్స్ యజమాని వసంత్ కుమార్ ను టాక్స్ కట్టాలని అడిగారు. దీనికి ఆగ్రహించిన వసంత్ కుమార్ మరియు అతని నలుగురు మిత్రులు నాగర్జున పై దాడి చేసి చితకబాదారు. ఈ ఘటనపై ఉద్యోగ సంఘాలు బగ్గుమన్నాయి ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించి దాడికి పాల్పడిన వారిని కమిషనర్ ఎస్పీ జోక్యం చేసుకొని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు జి చంగల్ రాయలు డిమాండ్ చేశారు.

